

# మానస సరోవరం

(కవితాగేయ సంపుటి)

గజానన్ తామస్

ప్రచురణ :

శ్రీ సీతారామ సేవాసదన్

మంథని.

# మానస సరోవరం

## (కవితాగేయ సంపుటి)

**గజానన్ తామన్**

ప్రచురణ :

**శ్రీ సీతారామ సేవాసదన్**

తమ్మిచెరువుకట్ట,

మంథని-505 184

జిల్లా కరీంనగర్ ఆం.ప్ర.

ఫోన్: 08729-258439

# MANASA SAROVARAM : GAJANAN TAMAN
(A COLLECTION OF TELUGU POEMS & LYRICS)

ప్రథమ ముద్రణ : జనవరి 2004
ప్రతులు : 500

ద్వితీయ ముద్రణ : మే 2006
ప్రతులు : 500

© రచయితవి.

ప్రతులకు :

ముఖచిత్ర సంయోజన : **మనోహర్ తామన్**

అక్షర సంయోజన : **బి. వెంకటరమణ**

ముద్రణ :
**సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**
తిలక్ రోడ్, కరీంనగర్.
ఫోన్: 2243026

ప్రచురణ :
**శ్రీ సీతారామ సేవాసదన్**
తమ్మిచెరువుకట్ట, <u>మంథని</u>-505 184
జిల్లా: కరీంనగర్. (ఆం.ప్ర.) ఫోన్: 08729-258439

# అనుక్రమము

● ప్రకాశీయం - శ్రీ సువర్ణ లక్ష్మణ్‌రావు ..... i
● హంసధ్వని - డా॥ వి.వి.ఎల్. నరసింహారావు ..... iii
● స్పృహ ..... vii

**కవితలు**

1. అంజలి ..... 1
2. ఆహ్వానము ..... 2
3. అర్పణ (గజల్) ..... 3
4. ఆదిలాబాద్ ..... 4
5. సాకేత ..... 6
6. మృగశిర ..... 7
7. ఉన్మేషణ ..... 9
8. చల్లని చూపు ..... 11
9. మొహంజోదారో ..... 12
10. నేను ..... 15
11. భాద్రపదమేఘం ..... 16
12. నీరాజనం ..... 17
13. రంగులకల ..... 18
14. తిరోగమనం ..... 19
15. అర్ధాంగి ..... 20
16. కన్యక ..... 22
17. పదబంధాలు ..... 24
18. రేయి ..... 26
19. మహీరుహం : మానవుడు ..... 27
20. వృక్షమేధం ..... 29
21. సంభవామి ..... 31
22. మనోవిహంగం ..... 32
23. ఈ మహానగరంలో ..... 33

24. తిమిరం ........ 35
25. రవి అస్తమయం ........ 36
26. యుగాంతం ........ 37
27. శివోహం ........ 38
28. శిశిరంలో ........ 40
29. ఎగిరే ఊహలు ........ 42
30. భగీరథా! తపోధనా!! ........ 43
31. స్వగతం (గజల్) ........ 45
32. చివరి నాలుగు క్షణాలు ........ 46
33. నామాలు వేరైనా ........ 49
34. పంచశీల ........ 50
35. ఏలా రాడు వైవస్వతుండు! ........ 51
36. అయం ముహూర్తః ........ 53
37. ఈ నా దేశం ........ 54
38. ప్రాభాతి ........ 55
39. మట్టి గుర్రాలు ........ 56
40. పదాలు ........ 57
41. మళ్ళీ వీలుండునో! ........ 58
42. రజనీగంధలు ........ 59
43. ఇల్లు ........ 60
44 కంచె ........ 61
45. ప్రాప్తి ........ 63
46. చర్చ్ బెల్స్ ........ 64
47. మా పిల్లలు నూట ఐదుగురు ........ 67
48. సాంధ్యలయలు ........ 68
49. షట్పదులు ........ 69
50. అరువది వసంతాలు ........ 71
51. నేను సైతం ........ 72
52. నా కవిత ........ 73


## గేయాలు


1. ఈవె ........ 74
2. గీతం ఉదయించాలి ........ 75
3. మానస సరోవరం ........ 76
4. రాగాంధ ........ 77
5. గోకులంలో హోళిక ........ 78
6. బృందావనం ........ 80
7. యుగళగీతం ........ 81
8. ప్రేమలేఖ ........ 82
9. చైత్రఘనం ........ 83
10. వినవెసఖీ! ........ 84
11. నీవు నేను తెలంగాణ ........ 85
12. ఈ బాట ........ 86
13. ఇంద్రగోపం ........ 88
14. నీ వెచ్చోటనో ........ 89
15. ఉషఃసూక్తం ........ 90
16. నేటి నా గీతం ........ 91
17. మోహనం ........ 92
18. కాఫిలా ........ 93
19. పయనం ........ 94
20. రూపగంధము ........ 95
21. ఆశ్రయం ........ 96
22. చదలి నీలిమ ........ 97
23. నేను జీవించడం నేర్చుకొన్నా ........ 98
24. తీరం ........ 99
25. నావికా! ........ 100
26. అందమైన వేళ ........ 101

FOR URVASHI BHARADVAJ

*Who has, always, meant to me*
*all that is beautiful,*
*true and enduring*
*in the strife-torn,*
*life denying, part-real*
*and more sadly,*
*god-forsaken world.*



# ప్రకాశకీయం

మానస సరోవరం శ్రీ గజానన్ తామన్ 1965-2003 మధ్య రచించిన (డెబ్బది) కవితా గేయాల సంకలనం. ఇందులోని కొన్ని కవితలు భారతిలో ప్రచురితం. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఈయన నాల్గు కవితల్ని ప్రసారం చేసింది. ఈ కావ్యానికి హంసధ్వనిని 'సాహిత్యబ్రహ్మ'గా లబ్ధప్రతిష్ఠులైన డా॥ వి.వి.ఎల్. నరసింహారావు గారు మేళవించారు.

శ్రీ గజానన్ తామన్ 'కఠోపనిషత్' (పద్యానువాదం) పండితుల మన్ననను చూరగొన్నది. శ్రీ గట్టు నారాయణ గారి Offerings I & II ను 'కథాంజలి' మొదటి, రెండు భాగాలుగా, Noble Leader : A Journery through Dhammapada ను 'ఉదాత్త నేత' (ధమ్మపదం ఒక యాత్ర)గా ఆయన ఇటీవలె అనువదించగా మా సంస్థ ప్రచురించినది. రచయితనూ, అనువాదకుణ్ణీ అభినందిస్తూ ఎందరో లేఖలు మాకు వ్రాశారు. అందుకు మా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

ఇది మా సంస్థ సమర్పించు చతుర్థపుష్పము. ఈ కావ్యం సాహితీప్రియుల ఆదరణ వడసిన కారణంగా ద్వితీయ ముద్రణ కావించినాము. ఇందులో ఇటీవల ఆయన వ్రాసిన (అంటే 2003-2006 మధ్యన) ఎనిమిది రచనలను చేర్చినాము.

'విశాలాంధ్ర'లో ఈ కావ్యాన్ని సమీక్షించిన డా॥ సామసుందర్ పిఠాపురం గారికి, ఆకాశవాణి కడప కేంద్రానికి మా కృతజ్ఞతలు.

సాహిత్యవిమర్శ వైపు ఈయన ఇటీవల దృష్టి మరల్చారు. డా॥ శ్రీ లక్షణమూర్తిగారి **"గోపికా వల్లభా!"** కావ్యంపై, నవీన్ **"చీకటి రోజులు"** నవలపై వ్రాసిన వ్యాసాలు ఆంధ్రభూమి ప్రచురించింది. కేంద్రసాహిత్యఅకాడమీ పురస్కారాన్ని పొందిన **"కాలరేఖలు"** పై వ్రాసిన వ్యాసాన్ని ఏ.వి.కె. ఫౌండేషన్, సికింద్రాబాద్ వారు వెబ్సైట్‌లో ఉంచారు. ఇది మాకెంతో ఆనందాన్ని కలిగించింది.

అధ్యక్షులు :
శ్రీ సీతారామ సేవాసదన్
మంథిని

భవదీయుడు
**సువర్ణ లక్ష్మణ్‌రావు**

# హంసధ్వని

**'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు**

మనల పిలిచినదండి మానససరోవరము
అందరము పయనమై అచటికే పోదాము.

మానస సరోవరం పిలిచిందంటే - అందులో విహరించే ఒక రాజహంస పిలిచిందన్నమాట. రాజహంసంటే వట్టి రాజహంస కాదు; కవిరాజహంస. గజానన్ తామన్ కవిరాజహంస. ఈ కవిరాజహంస తెలుగు పాఠకలోకానికి మరీ క్రొత్తదేమీకాదు. కఠోపనిషత్తును తెలుగు పద్యాలలో కమ్మగా వినిపించింది. 'భారతి'కి ఉపహారంగా కవిత్వపు పూదండ లందించింది. ఈ హంసకు ఒక భాషకాదు; బహుభాషలు వచ్చు. మరాఠీ, హిందీ, ఉర్దూ, ఇంగ్లీషు, సంస్కృతమూ.... ఇవన్నీ వచ్చు. పురుషోత్తమ్‌రేగే మరాఠీ నవల 'సావిత్రి'ని తెలుగులో వినిపిస్తుంది. మానససరోవరంలో ఈదుకుంటూనే - అలవోకగా వేదోపనిషత్తుల్నీ, వాల్మీకి వ్యాసుల రామాయణ భారతాల్ని, ఇంగ్లీషులో టెన్నిసన్, షెల్లీ, బ్రౌనింగ్ ప్యాస్టర్‌నాక్, తెలుగులో శ్రీశ్రీ, దేవులపల్లి, కరుణశ్రీ, తిలక్, దాశరథి, సి.నా.రె మొదలైన మహాకవుల రచనలనూ మధురంగా గానం చేస్తుంది.

సరస్వతిని తానే మోసుకుపోతున్నంత ఆనందంగా కనిపిస్తుంది. ఆ సరస్వతి ఎవరో కాదు; 'బాసర సరస్వతి'. ఆ చదువుల తల్లి గుడిలో సందడే ఈ కవిరాజహంస ఈదులాడుతున్న 'మానస సరోవరం'.

"నా జీవనవిపంచినాదమే నీవౌచు, చైతన్యశ్రీల నిచ్చిన ఓ తేజస్వినీ, నా 'ఆహ్వానం' అందుకో" అంటుంది ఈ కవిరాజహంస. కన్ననేల ఉన్ననేల, చిన్ననాటి గురు మిత్రులు, ప్రోత్సాహకప్రాచార్యులు, ప్రచురణకర్తలు, తన గేయాల కమ్మగా గానం చేసిన మేనకోడలు.... తన కృతజ్ఞతకు పాత్రులే. విమలగాంధర్వం వినిపిస్తుంది. మోహంజోదారో ఇట్టే సాక్షాత్కరిస్తుంది. శబ్దవైభవం నోచని అకించనుడై శిలలా నిలబడిపోతాడు గజాననకవి. తనను అనుక్షణం మౌనంగా అనుసరించే ప్రౌఢగా క్రీనీడగా మిగిలిన అర్ధాంగికోసం అలమటించిపోతాడు. యంత్ర సంస్కృతికి బలికాని మహీరుహంలా నిలిచిన ఈ మానవకవి అవసానంలో

ఆలపించే హంసగీతంలా వినిపించాడు తన కవితను. మహానగర సంస్కృతిలో కనిపించే పరమశివుని వాహనాలు వృద్ధపారావతాలు, సీతాకోకచిలుకలు ఋక్పతితృగణంలా తోచాయి. 'యుగాంతం'లో శివోऽహం' అనుకున్నాడు. అనుకోక తప్పదు. " 'బీట్'తో 'పాప్'తో బేజారెత్తిపోయిన జనం త్యాగయ తాన్‌సేన్‌లకు మళ్లీ ద్వారాలు తెరవాలి". సామాజికస్పృహతో ఆధ్వర్యవం సాగించే ఆదర్శజీవులతో తానూ కలిసి జనవాహినిలో ఒకడుగా అయిపోతా డీకవి. తన యింటినే మానసకల్హారకాసారంగా సంభావించుకోగలడు. హంసలా - పరమహంసలా ముందుకు పోగలడు. చర్చి గంటలు వినపడినా, ప్రార్థనలను సాగిస్తూ పరమహంసల సన్నిధికోసం ఆరాటపడలేదు.

అరువది వసంతాలు నిండిన పరిపక్వదశలో పన్నీటి పాటలు కాక కన్నీటి పాటలే వ్రాసుకొన్నా డీ కవి. "నా కవన మొకసూనము, ఒక విహగము; ఒక గాలి, నవజాత, అందుకే నా కవిత ఆత్మరత'' అంటూ డీ తత్త్వకవి. హృదయవీణను హాయిగా మీటుకొంటాడు.

''నేడు నే రచియించు గీతము పాడుకొను రేపేని లోకము'' అని భవభూతితో గొంతుకలుపుకొని, "సమానధర్ములుంటారులే" అనుకొంటాడు.

''నేను జీవించటం నేర్చుకొన్నాను;

నేర్చుకొన్నాను కనుకనే భావవ్యక్తీకరణ స్వేచ్ఛగా చేయటానికి 'పదబంధాలు' సృష్టించుకోవలసి వచ్చింది. పదబంధాలంటే కొంపదీసి నడకసాగనీయకుండా కాళ్ళకు కట్టుకొన్న కట్టుతాళ్ళనుకుంటారేమో! నాకటువంటి బంధాలు భౌతికంగా కాని మానసికంగా కాని లేవు. అవసరమైతే "నేలనుంచి క్షితిజానికి ఒకపెట్టులో ఎగసి రేలు తెలవారు వరకు గాలించగలను నక్షత్రవీథుల్లో" అంటారు గజాననకవి. సాందీపనిశిష్యుణ్ణైనాసరే! "బృందావనమ్ములో విహరించు వేళ, నే ఇంద్రగోపముగ నీ కెదురుగా పారగలను" అంటారు ఈ కవి. మరో ఆరుద్ర లాగా. న్యాయంగా జీవించటం నేర్చుకొన్న ఈ కవి "ప్రావుకోసం ప్రభుభక్తిని ప్రకటించడం'' "భవిత కొరకు విద్రోహిగ వికటించడం'' వంటి అల్పపుపనులకు పాల్పడడు. ఈ మాటే "స్వగతం"గా గజల్‌గానం చేశాడు గజానన్.



ఇక యక్షగానశైలిలో 'పాగ్విభూషణ! పరమతోషణ! అంటూ ప్రారంభించిన గేయంలో 'బుష్' మహోదయసదయు డంపిన దూత దూతికలను, కార్గిల్, కాశ్మీరుల ఉదంతాలను ప్రస్తావించి, భూపాలరాగంలోనే ప్రభాతగీతం గానం చేశారు కవి.

ఇక నత్తనడకనడిచే ఫైళ్లు. ఒక్క జడివానకే ఇకిలిస్తున్న-కోట్లు దిగమింగిన రాజమార్గాలు, మిగ్గులకూ నిగ్గైన సైడ్ వైండర్లకూ స్వాహా అవుతున్న రాజస్వం సర్వస్వం అన్నీ చూస్తుంటే 'ఏలారాడు వైవస్వతుడు?' అనిపిస్తుందట.

వైవస్వతుడంటే 'మను'వనీ, 'శనైశ్చరు'డనీ అనుకుంటారేమో! కాడు.... కాడు. ప్రాణాలుహరించుకుపోయే అచ్చమైన యముడే. దున్నపోతునెక్కివచ్చే కాలయముడే. అతగాడి దున్నపోతుకు సుస్తీచెయ్యలేదు గదా!.... ఇది కవిగారి అనుమానం.

'కన్యక' శీర్షికతో వ్రాసిన గీతం ఋజ్మంత్రంతో ఆరంభమై, కన్యక వివాహితయై మాతృమూర్తిగా దర్శనమిచ్చినప్పుడు మహిళామహోద్యమ ధ్వనులన్నీ వినిపిస్తుంది. ఎదిగి 'నడక' నేర్చిన సత్కవి గొంతువిప్పి, చంపకోత్పల శార్దూల మత్తేభ మాలినీలయగ్రాహిమధ్యాక్కరాదుల్లో దిగ్దిగంతాలు ప్రతిధ్వనించే గజల్ గానం చేస్తూ 'నేనుసైతం నడవనేర్చాను' అంటూ శ్రీశ్రీతో గొంతుకలిపాడు. దేశాలమధ్య కంచెలనేవి దేశీయుల్ని దూరంచేసే ప్రతిబంధకాలు కదా! ఇవి తొలగి అందరం అన్నదమ్ముల్లా మెలగే రోజు రావాలని కవిగారి ఆశంస. ఏబది ఆరు హేమంతాల నాయీ స్వతంత్రదేశం క్రూరమైన రాచరికంతో కర్ణుని కర్మభూమి కారాదనే కవిగారి ఆశంస. అప్పుడే నేను జీవించటం నేర్చుకొన్నట్లు. మానసాన మరల మధుమాసం కదలాడుతుంది.

"మనిషి మానసాన మరల మధుమాసము కదలాడని!

అందమైనవేళ రాని, అమృతవృష్టి కురిసిపోని!'' అనుకున్నాడు గజాననకవి. అనుకొన్నట్లే అందమైనవేళ రావటం, అమృతవృష్టి కురిసిపోవటం జరిగింది. ఆ అమృతవృష్టియే ఈ 'మానస సరోవరం'

ఈ కవి కవిత్వానికి మూల్య నిబద్ధత ప్రాణప్రాణం. "మానవతావాదాన్ని కూడా అధిగమించి సమస్తజీవజగతికి అభ్యుదయప్రదమైన జీవనవాదం వైపు పయనించాలి కవిత్వ"మంటారు. ప్రాదేశికముద్రలు చెరిపివేసుకొని, విశ్వకుటుంబి కాగలిగాడు. పురుషసత్తాకదుర్గంధసంస్కృతిని నిరసించి స్త్రీలోకాన్ని సోదరీసౌహార్దంతో మన్నించగలిగాడు.

వక్రోక్తిమార్గమంటే గజాననకవికి పరమప్రాణం 'ధ్వని' జీవంగా నడుస్తుంది ఈయన కవిత. దీనికీ కృతిలోని కవితలన్నీ ఉదాహార్యాలే. 'ధ్వని' అంటే వట్టి ధ్వని కాదు; 'హంసధ్వని'. "సోఽ'హం సోఽహమ్" అంటూ బ్రహ్మముతో అభేదం భావించగల హంసధ్వని.

House No. 84/21,
Vaisalinagar Colony,
Meerpet, Rangareddy Dist.
Hyderabad-500060.
✆ (O) 40/24090648

**వి.వి.యల్. నరసింహారావు**
రిటైర్డ్ డైరెక్టరు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ
ప్రస్తుతం భాషా నిపుణుడు, అమెరికన్ సాఫ్ట్‌వేర్ కంపెనీ



# పస్పశః

కవితాలేఖనఛందం నేను ఉన్నత పాఠశాలలో చదువుతున్న రోజులలో అంటే 1953లో నాకు సోకింది. మా కాక గారైన స్వ॥ వేంకటరాజన్న అవధాని గారు, గురువర్యులు స్వ॥ బి.వి.వి.యస్. మూర్తి గారు, గురుతుల్యులు స్వ॥ వానమామలై వరదాచార్యులు గారు తరుచుగా ప్రోత్సహించటంతో, రెండు డజనులకు పైగా 'కవితలు' వ్రాశాను. ఈ నిరవధికకవితాలేఖనం పరీక్షాఫలితాన్ని ప్రభావితం చేయకుండా ఉండలేదు. అప్పులు అనుకున్నట్లు కాకుండా కొద్ది మార్కుల తేడాతో గట్టెక్కాను. పర్యాయాభావం వల్ల నాయన గారు చదువు మాన్పించారు; నేను ఉపాధ్యాయవృత్తిలో ప్రవేశించాను.

ఉపాధ్యాయవృత్తిలో ఉన్న అవధిలో అంటే 1954-58 మధ్య కవితలు వ్రాసే సువ్యసనాన్ని తాత్కాలికంగా దూరంగా ఉంచి, స్వభావంలో లేని చిత్తశుద్ధితో తెలుగు సాహిత్యం చదవటానికి ఉపక్రమించాను. ఆంధ్రభాగవతంలో కొంత భాగం, శ్రీనాథ కవి నైషధం, ప్రబంధయుగ కవులైన తెనాలి రామకృష్ణుని 'నిగమశర్మ భాగం', మనుచరిత్ర, పారిజాతాపహరణం చదివాను. తాపహరణం కాక తాపవర్ధనం అయిన వసుచరిత్ర జోలికి వెళ్ళలేదు. ఆనాడు సాహిత్యగగనంలో చంద్ర-సూర్యుల వలె వెలుగుతున్న శ్రీ శ్రీ గారి మహాప్రస్థానం, దేవులపల్లి వారి కృష్ణపక్షం, ఓ వంద మారులైనా చదివి ఉంటాను. ఇక ఉదయశ్రీ, విశ్వనాథుని కిన్నెరసాని, వెంకి పాటలు, చదవని/వినని వారెవ్వరు? ఆ రోజులలో నా వసనం, నా శ్వసనం మహాకవి ధారథి కవితలే! ఈనాడు మేటి సాహిత్యకారులుగా ఘనకీర్తిని ఆర్జించిన డా॥ సి. నారాయణరెడ్డి గారి 'నవ్వని పూవు'ను చదివాను ఆయన నవ్విన పూల సుగంధాన్ని ఆఘ్రాణించే సౌభాగ్యం నాకు ఈనాటికీ కలుగ లేదు. కనీసం ఆయన 'విశ్వంభర' చదివి జీవనశేషచరణాన్ని సార్థకం చేసుకోవాలని నా ఆకాంక్ష.

పరవస్తు చిన్నయసూరి బాలవ్యాకరణమహారణ్యాశోభను బయటి నుండే తిలకించాను. అప్పకవీయం బహుశః అప్పకవికే వదిలి వేసి మహాకవి గురజాడవారి ఛందోరీతులను కొంత మేరకు ఆకలనం చేసుకొన్నాను. 'డిగ్రీలు లేని పాండిత్యంబు వన్నెకు రాని ఈ పాడుకాలాన బుట్టి' అనునది ఎవరు ఎవరి గురించి అన్నారో ఇప్పుడు స్మరణకు రావడంలేదు. దాని మూలంగా ఎన్నో రాత్రులు నిదురకు వెలి అయినాను.

అది నా యెడ సార్థక మై నట్లు నిష్కారణంగా భావించి, చేస్తున్న ఉద్యోగానికి స్వస్తి చెప్పి, వైదుష్యం మాట ఎలా ఉన్నా, డిగ్రీల నిమిత్తం మహారాష్ట్రను ఆశ్రయించాను.

నలుభయి ఏండ్లు వాస్తవ్యం చేసిన నా కర్మభూమిలో ఆంగ్లసాహిత్యంతో పాటు మరాఠీ, హిందీ సాహిత్యం చదివాను. ఆంగ్లం లోనికి అనూదితమైన రష్యన్, ఫ్రెంచ్, గ్రీక్ సాహిత్యం కూడా, చదవటానికి తెలుగు సాహిత్యం దొరికేది కాదు. 'అరసం', 'విరసం' సాహితీమిత్రుల మాటల్లో దొరలేవి. ఈ స్థితిలో, నా విద్యార్థి శ్రీ గోలి వేణుగోపాల్ తిలక్ వ్రాసిన 'అమృతం కురిసిన రాత్రి' నాకు ఉపాయనంగా ఇచ్చాడు. అది చదివాక, ఎన్నో రాత్రులు అమృతవృష్టిలో, కరుణశ్రీ అన్నట్లు 'రసార్ద్రీభూతచేతస్కుడ'ను అయినాను. ప్రవాహబాహ్యుడ నైన నాకు కొత్త చిగుళ్ళు వేస్తున్న తెలుగు సాహిత్యం చదివే సుయోగం మళ్ళీ కలుగ లేదు. బోయి భీమన గారి 'తెప్పవోలె చంద్రబింబం', ఎత్తవోయి కేల', ఆకాశవాణి ప్రసారంలో విన్నాను. అయితే, ఆయన ఎత్తుమన్న సుమబాల బహుశః సౌగంధిక పుష్పమనే నా అనుమానం.

మరాఠీకవుల నుండి ముఖ్యంగా 'గ్రేస్' నుండి కవిత వ్రాయటానికి అవసరమైన ప్రేరణ, దానితో పాటు దిశ నాకు లభించాయి. ఆ రోజుల్లో వ్రాసిన కవిత 'శిశిరంలో' ఆచార్య వినోబాభావే అనుశాసనపర్వంగా అభివర్ణించిన emergencyలో 'భారతి'లో చోటు సంపాదించుకొంది. ఇక వెనుదిరిగి చూడటం దేనికి? ద్వితీయ సహస్రాబ్ది సమాప్తి నాటికి, నేను మధ్యాంతర కవినే అయినా, నా కవితల సంఖ్య దాదాపు నూట ఏబదికి చేరుకుంది. వీటిలో సగం మాత్రమే ఈ సంకలనంలో చేర్చాను. మిగతా సగానికి ముక్తిని కలిగించే వేరే మార్గం ఆలోచించాను కూడా!

కవిత్వం గురించి చర్చించే సందర్భాలలో, దానికి గల రెండు పార్శ్వాలను పరిశీలించడం అవసరమన్నది అందరికీ తెలిసిందే. ఒకటి ఆశయం (content); రెండవది అభివ్యక్తి (expression). ఈ రెండు నాణానికి బొమ్మా-బొరుసు వంటివి కావు. వీటి మధ్య ద్వైతం లేదు. తార్కికదృష్ట్యా చర్చించాల్సిన వేళ, వాటిని విడిగా చూడటం తప్పని సరి. ఆశయం అంటే కవి 'చెప్పదలచింది', అభివ్యక్తి అంటే అతడు 'చెప్పే తీరు' అని స్థూలంగా చెప్పుకోవచ్చు. వ్యక్తిగా కవి ఏ అనుభూతులకు లోనౌతాడో అవి సామాన్యుని అనుభూతులకు భిన్నమైనవి కావు. కవిత్వానికి ముడిపదార్థంగా అవి అసలే పనికి రావు అభివ్యక్తి కూడా వైయక్తికశైలిలో కాక సంప్రదాయంలో



వేళ్ళూనినదై ఉండాలి. కవిశబ్దవాచ్యుడు శాస్త్రజ్ఞుడు లేక వేదాంతి కాడు. ద్రష్ట అసలే కాడు. షెలే అభిప్రాయం ఏమైనా, ఒక సాంస్కృతిక సంప్రదాయానికి వారసునిగా తనకు అందిన అనుభూతులకు సంప్రదాయ పరిధిలోనే భాషికసామ్యం (Linguistic equivalence) సంధానించటంలో ప్రతిభగల వ్యక్తియే కవి. ఎలియట్ అన్నట్లు 'ఒక రాసాయినిక ప్రక్రియలో తటస్థంగా ఉండే ప్రేరకం లాంటిది కవి మస్తిష్కం'.

స్నాతకోత్తర విద్యార్థిగా ఉన్న రోజులలో ఎలియట్ కవితాస్వరూపాన్ని గురించి చేసిన *వివేచన నన్ను ఎంతగానో ప్రభావితుణ్ణి చేసింది.

'కవిత భావనాభివ్యక్తికి పరిమితం కాకూడదు. కేవలం మన వ్యక్తిత్వాన్ని వ్యక్తీకరించే కవిత చాలా కాలం మనజాలదు. మన వ్యక్తిత్వం ఏపాటిది? కవిగా తన కోసం ఓ స్థానం ఏర్పర్చుకోవాలి అనుకునేవాడు హోమరుతో మొదలయ్యే యూరోపీయ సాహిత్య సంప్రదాయాన్ని జీర్ణించుకోవడం ఎంతైనా అవసరం.' ఇది ఆయన చెప్పిన దాని సారాంశం.

కవిత్వం ఇంకొకని కవిత్వానికి అనుకరణ కారాదు. సిసలైన కవిత్వం చేవ్రాలు వంటిది. ఆరాధన మనిషి ఎత్తును పెంచుతుంది; అనుకరణ మనిషిని మరుగుజ్జును చేస్తుంది. హృదయస్పర్శి కావటంతో పాటు కవిత మేధాస్పర్శి అవటం ముఖ్యమనే సంగతి గుర్తుంచుకోవాలి. ఉత్తమకవిత్వం భావాలోచనల హృదయంగమసమ్మేళనం. ఇందుకు డా॥ సి. నారాయణరెడ్డి గారి 'ఈ నల్లని రాలలో', W.B. Yeats గారి Sailing to Byzantium ఉదాహరణగా తీసుకోవచ్చును. అలాగే శ్రీశ్రీ 'ముసలవ్వ' కవిత, దేవులపల్లి వారి మ్రోయింపకోయి'.

ఇంతకంటే ముఖ్యమైంది ఒకటి ఉంది. కవిత ఏ సిద్ధాంతానికి ప్రచారసాధనం కారాదు. కష్టమైన పని అయినప్పటికీ, వైతాళికత్వాన్ని ఆచార్యత్వాన్ని విడనాడాలి. మూల్యనిబద్ధత కలిగినదై ఉండాలి. మానవతావాదాన్ని అధిగమించి సమస్తజీవజగతికి అభ్యుదయప్రదమైన జీవనవాదం వైపు పయనించాలి. గ్రీక్ పురాణగాథల్లోని 'ఇకరస్' వలె రెక్కలు కట్టుకుని నింగిలో విహరించేది కాకుండా నేలకూ మనకూ చేరువైంది కావాలి. ఏలికల మురిపించే విధంగా ముద్దులుమూట గట్టే కన్న, నిరంతరం

*Tradition and Individual Talent : Selected Essays : T.S. Eliot.

అన్యాయానికి గురి అవుతున్న అభాగ్యుల గురించి సొన్నాయి నొక్కులు మాని, ప్రళయకాలాభీలప్రభంజననిర్ఘోషం చేయాలి. కంటికి తడి, ఎదను గిలిగింత పెట్టేది కాకుండా మానవుణ్ణి అంతర్ముఖుణ్ణి చేసేది కావాలి. తిట్లకు దీవనలకు అతీతమైంది కావాలి. ప్రాదేశికముద్రను చెరిపి వేసుకొని. ఈ సువిశాల జగత్తును చిన్న గ్రామంగా చూడగలిగే హృదయవైశాల్యం కలది కావాలి. పురుషసత్తాకసంస్కృతికి చెందిన దుర్గంధాన్ని కాక సమతాధిష్ఠితసంస్కృతీసౌరభాలను దశదిశల వ్యాపింప చేయాలి. సరళోక్తిని నేటి సభ్య సమాజం జీర్ణించుకోలేదు కనుక వక్రోక్తిని అభివ్యక్తి మాధ్యమంగా ఎన్నుకోవాలి.

ఈనాడు ముఖ్యస్రవంతీకవితాస్వరూపం ఆశయంలో, అభివ్యక్తిలో మౌలిక మైన పరివర్తనకు లోనైంది. అస్తవ్యస్త మైన నేటి మానవజీవనశైలిని వ్యక్తీకరించడంలో అస్పష్టతను, క్లిష్టతను కావాలని ఆశ్రయించింది. ఔపమికమాధ్యమాన్ని (Metaphoric medium) త్యజించి, బహ్వార్థప్రతిపాదకమైన ప్రతీకాత్మకమాధ్యమాన్ని (Symbolic medium) స్వీకరించింది. నేటి కవితను అర్థం చేసుకొనటానికి పాఠం (Text) చాలదు. అది అంటిపెట్టుకున్న సందర్భం (Context) మరియు సహపాఠం (Co-text) రెండూ అవసరమే. ఉన్నతభ్రూల ఆకలనపరధి లోని నేటి కవిత అభివ్యక్తిపరంగా ఒక ప్రతీక; ఆశయపరంగా ఒక ప్రహేలిక. ఇది స్వాగతార్హ మైన పరిణామమా? మేధావులైనా వాళ్ళు ఆలోచించాలి. నాన్యః పంథా విద్యతే.

ఇలాంటి వేళ, డా॥ వి.వి.యల్. నరసింహారావు గారు, మాన్యశ్రీ గట్టు నారాయణ గారు నాకు ఆధారంగా నిలిచారు కనుక ఈ నా 'మానస సరోవరం' కావ్యాన్ని తెలుగులోకానికి సమర్పించ సాహసిస్తున్నాను.

మీ స్నేహాన్ని ఆశించే

గజానన్ తామన్

(సేవానివృత్త)
ప్రాచార్యుడు
4-35, తమ్మిచెరువుకట్ట,
మంథని, జి॥ కరీంనగర్, ఆం.ప్ర.
✆ 08729-259600
సెల్ 94402 11285



# 1. అంజలి

నీ కనులు కరుణనే వర్షించునవి గాన
హరిణాలు ఇంతగా నా ఊహ మెదలినవి.

నీ పలుకు కపురంపు పలుకు వంటిది గాన
నా కవిత కీ కొలది నెత్తావి అబ్బినది.

నీ శ్వసనమే నాకు నిత్యవసనము గాన
ఏ లేమి యైనను నను సోక వెరచినది.

నీ హృదయమే వీణ వోలె మొరయును గాన
ఈ వసుధ అందాల కోవెలగ తోచినది.

బాసరను వీడవను తలపె చదువుల తల్లి!
నను చేతనాస్థితిని ఇన్నాళ్ళు నిలిపినది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=589**